క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కేయూ క్యాంపస్ : కాజీపేట సోమిడిలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా గురుకుల న్యాయ కళాశాలలో న్యాయ (లా) సబ్జెక్టులు బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఎల్ఎల్ఎంలో 55శాతం మార్కులు ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, పీహెచ్‌డీ, నెట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సెప్టెంబర్ 5వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించాలని, డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

టై, బెల్ట్‌ల పంపిణీ



కాజీపేట : కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలోని విద్యార్థులకు గురువారం ఉపాధ్యాయుడు జి.తిరుపతి సొంత ఖర్చుతో టై, బెల్ట్‌లను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ఎంఈఓ బి.మనోజ్‌కుమార్, హెచ్ఎం అరూరి వెంకటేశ్వర్లు, టి.రమేష్ రావు, జి.ప్రసూన, పి.వాణి, జయశ్రీ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ చట్టం అమలు చేయాలి



కేయూ క్యాంపస్ : ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ (రెగ్యులేషన్) చట్టం–2005ను పకడ్బందీగా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్ డిమాండ్ చేశారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియం వద్ద ఆ యూనియన్ నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీలో వివిధ విభాగాల వద్ద సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనాలు అమలుచేయడం లేదని ఆరోపించారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు సీఐటీయూలో చేరినట్లు ఆయన ప్రకటించారు. జె.రాజు, మెట్టు రవి, బొక్క మొగిలి, కచ్చకాయల చిరంజీవి, ఎం.ఎల్లారాజు, కె.ఎలేందర్, రవీందర్, రఫీ, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

శ్వేతార్కుడికి ద్వాదశ వర్ణాలతో అభిషేకం



కాజీపేట : కాజీపేట స్వయంభు శ్వేతార్కామూలగణపతి వినాయక చవితి సందర్భంగా బుధవారం అర్చకులు పంచామృతాలు, ద్వాదశ వర్ణాలతో సహస్రధారాభిషేకం నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐనవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన భక్తులు శ్వేతార్కుడిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నపూర్ణ కేంద్రంలో మహాన్నదానం చేశారు.

కొలువుదీరిన గణనాథులు

వరంగల్‌లోని శాంతినగర్‌లో..



రంగశాయిపేట మణికంఠ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..



హసన్‌పర్తి: పూజలు చేస్తున్న భక్తులు



గణేష్ నగర్‌లో..



ఖిలా వరంగల్: విశ్వనాథ కాలనీలో ..





హనుమకొండ: ఇందిరానగర్ కాలనీలో..

సాక్షి నెట్‌వర్క్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నగరవ్యాప్తంగా బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇంటింటా, వీధివీధినా బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించిన భక్తులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో గణనాథులు కొలువుదీరారు. కాగా, వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టిగణపతి ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు.



హనుమకొండ: స్నేహనగర్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న కమిటీ సభ్యులు



హన్మకొండ అర్బన్: వినాయకుడికి పూజలు చేస్తున్న అర్చకులు



హనుమకొండ: బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో.. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, రేవతి దంపతులు



హనుమకొండ రెడ్డి కాలనీలో..



హనుమకొండ కుమ్మరివాడలో..



గుడిబండల్ సర్కిల్‌లో..



హనుమకొండ టైలర్‌స్ట్రీట్‌లో..



జులైవాడ ఐడియల్ స్కూల్ ఎదుట..



లష్కర్ బజార్‌లో..



పాపయ్యపేట చమన్‌లో..




ఖిలా వరంగల్‌లో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మీసాల ప్రకాశ్



వరంగల్‌లోని జన్మభూమి జంక్షన్‌లో..



వరంగల్ విద్యానగర్ కాలనీలో..



వరంగల్ రైల్వే గేట్ వద్ద..



ఖిలా వరంగల్: శివనగర్‌లో..



ఖిలా వరంగల్: కాశికుంటలో..



హసన్‌పర్తి: కొలువుదీరిన గణపయ్య



కాజీపేట మల్లన్న ఆలయంలో..

విద్యుత్ సంస్కరణల పేరిట దోపిడీకి కుట్ర

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

హన్మకొండ : విద్యుత్ సంస్కరణల పేరిట కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. 2023లో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట కొత్త చట్టం తీసుకు వచ్చిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించి దోపిడీ చేయాలని చూస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఐ, సీపీఎం నాయకులు ఆదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, మద్దెల ఎల్లేష్, ఎస్.అశోక్ స్టాలిన్, ఎం.చుక్కయ్య, బొట్ల చక్రపాణి, టి.ఉప్పలయ్య, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. హంసారెడ్డి, గడ్డం నాగార్జున, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు పాల్గొన్నారు.

తక్కెళ్లపల్లిని సన్మానించిన జిల్లా నాయకులు

న్యూశాయంపేట : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావును జిల్లా పార్టీ నాయకులు గురువారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో పూలబొకేలు, శాలువాలతో సన్మానించారు.



మాట్లాడుతున్న తక్కెళ్లపల్లి శ్రీనివాస్ రావు

బషీర్‌బాగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

వరంగల్ చౌరస్తా : బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎంసీపీఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అన్నారు. గురువారం వరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడారు. నాయకులు ముక్కెర రామస్వామి, ఎగేని మల్లికార్జున్, ఐత నాగేష్, గణిపాక ఓదెలు, మహబూబ్ పాషా, సింగారపు దాసు, మాలి ప్రభాకర్, నర్సయ్య, ఐలయ్య, బాపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ అమరులకు నివాళి

ఖిలా వరంగల్ : వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియా ఆధ్వర్యంలో, వరంగల్ ఉర్సు గుట్ట సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు.

ప్రభుత్వంలో విలీనం చేయాలి

- ఆర్టీసీ బీసీ సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు వేణు

హన్మకొండ : స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు వందకు వంద శాతం క్రియాశీలకంగా పని చేశారని గుర్తు చేశారు. ఆర్టీసీని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డేట్‌ను ప్రకటిస్తామని ఇచ్చిన హామీని విస్మరించడం చాలా బాధాకరమన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల కానున్న స్థానిక ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీల్లో ఒక పీఆర్సీని 48 శాతం ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలని కోరారు.

నియామకం



క్రాంతి కుమార్

ఖిలా వరంగల్ : వరంగల్ జిల్లా మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడిగా ఫోర్ట్ రోడ్డు విద్యానగర్ కాలనీకి చెందిన గై క్రాంతికుమార్ నియామితులయ్యారు. గురువారం మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ నియామక పత్రాన్ని క్రాంతికుమార్‌కు అందజేశారు. కాపు యువత ఐక్యతకు మరింతగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మామునూరు : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. గురువారం వరంగల్ 43వ డివిజన్ మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో బల్దియా సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, కల్వర్టు, డివైడర్ నిర్మాణ పనులను పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ అరుణలతో కలిసి ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే నాగరాజు మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విక్టర్, ఇనుగాల జోగిరెడ్డి, పీటీసీ అధికారులు పాల్గొన్నారు.



పీటీసీ ప్రాంగణంలో మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి

నాణ్యమైన విద్య అందిస్తున్నాం..

- కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని, ప్లేస్‌మెంట్ ట్రాక్ ఉన్న కళాశాల కూడా అని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం పేర్కొన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థినులకు వారి తల్లిదండ్రులకు గురువారం పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్‌లో ఒరియేంటేషన్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్, డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీ అని అన్నారు. నిట్ వరంగల్ ప్రొఫెసర్ శైలజాకుమారి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్‌లోని అన్ని కోర్సులకు మంచి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి ఏటా ఆఖరు సంవత్సరంలో ప్లేస్‌మెంట్స్‌కు అవకాశం ఉంటుందన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బిక్షాలు మాట్లాడుతూ.. కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు మంచి ప్లేస్‌మెంట్ రికార్డు ఉందని, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ లు కూడా ఉన్నాయని తెలిపారు. అధ్యాపకులు వాణిశ్రీ,రచన మాట్లాడారు. తొలుత రిజిస్ట్రార్ జ్యోతిప్రజ్వలన చేశారు.అధ్యాపకులు, విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న రామచంద్రం తదితరులు

ఓటరు జాబితా ప్రదర్శన

హసన్‌పర్తి : మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో 23,730 మంది ఓటర్లు నమోదైనట్లు మండల అభివృద్ధి అధికారి రవి తెలిపారు. ఇందులో మహిళా ఓటర్లు 11,631, పురుష ఓటర్లు 12,108, ఇతరులు ఒకరుగా నమోదైనట్లు చెప్పారు. మొత్తం 138 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ రవి పేర్కొన్నారు. గురువారం ఆయా గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీల వారీగా పోలింగ్ స్టేషన్, ఓటర్ల జాబితాను విడుదల చేశారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

హసన్‌పర్తి : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.పలివేల్పులలోని భగత్ సింగ్‌నగర్‌లో బుధవారం సీపీఐ(ఎం) నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కనీస సదుపాయాలు కల్పించలేదని స్థానికులు సీపీఐ(ఎం)నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు గుమ్మడి రాములు, వేలు రజిత, సుచెందర్, సుమన్, తిరుపతి, మహేష్ పాల్గొన్నారు.

క్యారమ్ బోర్డుల పంపిణీ

హన్మకొండ చౌరస్తా : గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు. ఒక్కో డివిజన్‌కు రెండు బోర్డులను అందజేశారు. సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత

హసన్‌పర్తి : మండలంలోని జయగిరి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో గురువారం స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు. ఎంఈఓ ఎ. శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బేతి రవీందర్‌రెడ్డి, కార్యదర్శి గంగోజుల నరేష్, క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోస్టర్ ఆవిష్కరణ

మామునూరు : వరంగల్ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించనున్న ఐఈఈఈ స్పైరో7.0 జాతీయ స్థాయి ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ పోస్టర్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ ముస్తాక్ హైమద్, బ్రాంచ్ కౌన్సిలర్ బైరపాక ప్రశాంతి ఆవిష్కరించారు.

ఎల్లమ్మ చెరువుకు మత్తడి

కాజీపేట : రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని సోమిడి శివారులో గల రేణుక ఎల్లమ్మ చెరువు మత్తడి పోస్తుంది. ఎల్లమ్మచెరువు మత్తడి పడడంతో మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. మత్తడి పారుతుండడంతో సుబ్బయ్యపల్లె, రంగుల కంపెనీ, ఉనికిచర్ల గ్రామాలకు రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి

కాజీపేట అర్బన్ : ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట చౌరస్తాలో గురువారం వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా జెండాను ఆవిష్కరించి సోమన్న మాట్లాడారు. సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాగర్జనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ అధ్యక్షుడు సింగారపు స్వామిమాదిగ, దూడల శ్రీనివాస్, సుకుమార్ మాదిగ ,పోలపాక ప్రభాకర్, గుమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

కాజీపేట : కాజీపేటలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను బుధవారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు వేర్వేరుగా పూడ్చి వేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాన రోడ్లపై భారీ గుంతలు పడ్డాయి. దీంతో సీఐలు సుధాకర్ రెడ్డి, వెంకన్న ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గుంతలను పూడ్చించారు. కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ పోలీసులకు సహకరించారు.


డీజే నిర్వాహకుల బైండోవర్

మడికొండ : మడికొండకు చెందిన డీజే సౌండ్ నిర్వాహకులకు బుధవారం పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. గణపతి విగ్రహల వద్ద కాని, విగ్రహల ఊరేగింపులో డీజేలు వినియోగించరాదని పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్ కౌన్సిలింగ్ నిర్వహించి గురువారం కాజీపేట తహసీల్దార్ బావుసింగ్ ఎదుట బైండోవర్ చేశారు. మాచర్ల అనిల్, చంటి, రాజేష్, కుమార్ తదితరులు ఉన్నారు.

37 మంది అరెస్ట్.. బైండోవర్

హసన్‌పర్తి : హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది డీజే నిర్వాహకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో 29మంది, కేయూ పోలీస్‌స్టేషన్‌పరిధిలో 8మంది డీజే నిర్వాహకులను తహసీల్దార్ చల్లాప్రసాద్ ఎదుట బైండోవర్ చేశారు.

తప్పిపోయిన వ్యక్తి అప్పగింత



మడికొండ : ఎనిమిది నెలల క్రితం తప్పిపోయిన వ్యక్తిని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాజీపేట మండలంలోని కడిపికొండకు చెందిన కొడవటి యువరాజ్ గత జనవరి 29వ తేదీన ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతడి భార్య విజయ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ కిషన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అతడి సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా శ్రీశైలం, కడప, గుంటూరు తదితర ప్రదేశాలకు వెళ్లినట్లు తెలుసుకొని ఒంగోలు జిల్లా ఈమకుర్తిలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అతడిని తీసుకు వచ్చి భార్య విజయకు గురువారం అప్పగించగా ఆమె పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

ముత్య కిడ్నీ సెంటర్‌లో అరుదైన ఆపరేషన్



ఆపరేషన్ అనంతరం వృద్ధుడితో వైద్యులు

హన్మకొండ చౌరస్తా : హనుమకొండలోని ముత్య కిడ్నీ సెంటర్‌లో ఎలాంటి కోత, రక్తస్రావం లేకుండా వైద్యులు 195 గ్రాముల ప్రొస్టేట్ గ్రంధిని తొలగించి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు. ఆస్పత్రిలో వైద్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 70ఏళ్ల వృద్ధుడికి మూత్రం ఆగిపోవడంతో రక్తం వచ్చి, ఇతర సమస్యలతో హనుమకొండలోని ముత్య కిడ్నీ సెంటర్‌లో చేరాడు. పరీక్షించిన వైద్యులు ప్రొస్టేట్ గ్రంథితో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఆపరేషన్ చేస్తే శరీరంపై గాయం మిగిలిపోవడమే కాకుండా కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని తెలిపారు. అందుకు ప్రత్యామ్నయంగా ఎండోస్కోపిక్ పద్ధతిలో శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయించారు. అత్యాధునిక ఒలింపస్ టురీస్ టెక్నాలజీ సాయంతో బైపోలార్ టర్ప్ పద్ధతిలో మొత్తం గ్రంథిని ఒకే సిట్టింగ్‌లో ఎలాంటి కోతలేకుండా రక్తస్రావం తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుని విజయవంతంగా ఆపరేషన్ చేశారు. అనంతరం మూడో రోజుకే కాథెటర్ తీసి సహజంగా మూత్రం చేసే స్థితికి రావడంతో రోగిని డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. ఇక నుంచి ఇలాంటి క్లిష్టమైన ప్రొస్టేట్ కేసులను కూడా హైదరాబాద్‌కు వెళ్లకుండా స్థానికంగా చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. డాక్టర్లు మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, బచ్చు చందుకృష్ణ, అనస్థిషియా కృష్ణ ఉన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్

వరంగల్ చౌరస్తా / ఖిలా వరంగల్: యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు సరిపడా యూరియా అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ తెలిపారు. గురువారం వరంగల్ అబ్బనికుంటలోని తెలంగాణ రైతు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎరువులు అందించాలి

కాజీపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు మాని రైతులకు అవసరమైన ఎరువులు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. కాజీపేట మండలం సోమిడిలో బుధవారం కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఎరువుల కొరత వల్ల అన్నదాతలు పడుతున్న అవస్థలపై రైతులతో చర్చించారు.

యూరియా కొరతను తీర్చాలి

హసన్‌పర్తి : రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను తీర్చాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ డిమాండ్ చేశారు.

NOTICE

Public in general are here by cautioned that my client **Sri P.Sammaiah,** S/o. Rajalingam, Aged: 68 Yrs., Occ: Agriculture purchased a house site admeasuring 240 Sq. Yards. Situated in **S.No. 565/A** of Waddepally(V) through a Sale Agreement dated 8th July 1994 from the erst while owners **(1) N.Ilaiah, (2)N.Yellaiah (3)N.Samuel** all are sons of N.Mallaiah, R/o. Waddepally(V) through their Regd G.P.A. Holder **(Vide Doc No. 442/1993 Registered at S.R.O. Warangal) Sri V.Komuraiah,** S/o. Veeraiah, R/o. Gatla Kanparthy(V), Shyampet(M), Warangal Dt. and now praying to finalise the property deficit stamp duty to be paid Under Control of the Stamp Act.

If any body has legal/ Valid objections can contact with originals and can place before the District Registrar, Registrations and Stamps department Prashanth Nagar, Hanamkonda and before the under mentioned address in a week, after a week or 7 days it is null and void

(Under the Instruction of my client Notice is Published)

Date: 28/08/2025

Sd/- **G.Ravinder,** Advocate
H.No: 1-7-644, Subedari, Hanamkonda.